క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

పోరుమామిళ్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం సగిలేరు పాఠశాలలో మంగళవారం సాయంత్రం 'సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్' క్యాలండర్‌ను ప్రిన్సిపాల్ నిరంజన్ వరప్రసాద్ ఆవిష్కరించారు.

'కొటేషన్‌ల ఆహ్వానం'

చాపాడు : మండలంలోని ముఖ్య పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానం వద్ద ఫిబ్రవరి 17, 18, 19 తేదీల్లో జరిగే శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు కొటేషన్ చేసుకోవచ్చని ఆలయ ఈఓ శ్రీనివాసులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. శివరాత్రి ఉత్సవాలలో దేవస్థానం వద్ద అచ్చుపనులు, కలర్స్, లైటింగ్ డేకరేషన్, ఇతర పనులు దేవాలయ ఖర్చులతో చేపట్టేందుకు కొటేషన్లను దేవాలయం వద్ద అందజేయాలని ఈఓ కోరారు.

రెడ్ల సత్రం ఉపాధ్యక్షుడిగా వెంకటరామిరెడ్డి

ప్రొద్దుటూరు : శ్రీశైలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన బండి ఆత్మకూరు వెంకటరామిరెడ్డిని ఎన్నుకున్నారు. గత నెల 25న జరిగిన ఎన్నికల్లో ఈయనతోపాటు జాయింట్ సెక్రటరీగా పట్టణానికి చెందిన బి.అంజన్‌రెడ్డిని, ఈసీ మెంబర్‌గా జీవీ సుబ్బారెడ్డిని ఎన్నుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కమిటీల్లో సభ్యులు ఉన్నారని బండి ఆత్మకూరు వెంకటరామిరెడ్డి తెలిపారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



గంగమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు ఉమామహేశ్వరి

అట్లూరు : మండలంలోని కమలకూరు గ్రామానికి చెందిన మోపూరి గంగమ్మ వికలాంగ పింఛన్ లబ్ధిదారు అనారోగ్యంతో 15 రోజులుగా కడప రిమ్స్‌లో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న కమలకూరు సచివాలయం పరిధిలోని వలంటీరు పాలకొండు ఉమామహేశ్వరి మంగళవారం రిమ్స్‌కు వెళ్ళి గంగమ్మకు పింఛన్ అందజేసింది.

వ్యాధులపై ఆశా కార్యకర్తలకు అవగాహన

దువ్వూరు : మండల కేంద్రమైన దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై ఆశ కార్యకర్తలకు డాక్టర్లు కె.సమీర, హెచ్.సురేష్‌బాబు అవగాహన కల్పించారు. కుటుంబ డాక్టర్ విధానం, వ్యాధి నిరోధక టీకాలు, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం, అంటు వ్యాధులు, ఆస్పత్రిలో కాన్పులు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ విజయకుమారి, ఆశ నోడల్ అధికారిణి మేరిస్వర్ణ, ఆరోగ్య విస్తరణ అధికారులు శివరామయ్య, మురళి, సూపర్‌వైజర్ పలనిస్వామి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణుల పట్ల అప్రమత్తంగా అవసరం

గోపవరం : గర్భిణుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బద్వేలు డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి అన్నారు. ఆశా డే సందర్భంగా మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ నర్మద ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గర్భిణులు, బాలింతల పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రతి నెల 9వ తేదీన ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులు వైద్యపరీక్షలకు హాజరయ్యే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రిజిస్టర్లను తనిఖీ చేశారు. సమావేశంలో డాక్టర్ వెంకటరత్నాలు, సీహెచ్‌ఓ గౌస్, సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

ప్రొద్దుటూరు కల్చరల్ : మహిళలకు ఆదర్శం సావిత్రి బాయి పూలే అని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. స్థానిక సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. అనంతరం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళి, బీసీ కులాల నాయకులు రామచంద్రరాజు, సుబ్బరాజు, విశ్వనాథ్, శ్రీనివాసులు, నాగేష్, రవి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా యోగివేమన విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల ఖోఖో పోటీల్లో ప్రతిభకనబరిచిన శిరీష, నాగవీణ, హరిచందన, ధనలక్ష్మి, పురందేశ్వరి, ప్రవళిక, పావని, లలిత, సుచరిత, వైష్ణవి, నాగలక్ష్మి, తస్లీం, కరిష్మ, అమృతవర్షిణిలను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పశువైద్యకళాశాల సహాయ వ్యాయామ ఆచార్యులు హరిప్రియ, డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక బీసీ సమాఖ్య కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలో సమాఖ్య నాయకులు శివనారాయణ, ఉపాధ్యక్షుడు జింకా రాజశేఖర్, కత్తి విజయ్‌కుమార్, వెంకటరమణరాజు, వెంకటకృష్ణ యాదవ్, దేవానంద్, శంకర్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలో అధ్యక్షుడు రామాంజనేయులు, మార్కండేయ, సంటియ్య, నాగరాజాచారి, పుల్లయ్య, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి జయంతిని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్షుడు పండరీస్, రాహుల్, ఉమ, రమ, పూజిత, దుర్గ పాల్గొన్నారు.



బ్రహ్మంగారిమఠం: నివాళులర్పిస్తున్న వార్డన్లు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



మైదుకూరు: మహిళా అధ్యాపకురాలిని సన్మానిస్తున్న విద్యార్థులు

స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

ప్రొద్దుటూరు : మహిళలకు స్ఫూర్తి ప్రదాత సావిత్రి బాయి పూలే అని గౌతమి మహిళా ఇంజినీరింగ్ కాలేజి కరస్పాండెంట్ నాగూరు, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ తెలిపారు. డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక గౌతమి మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో మంగళవారం సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఎస్సీ బాలికల హాస్టల్ పూలే జయంతి వేడుకలు

బ్రహ్మంగారిమఠం : చదువుల తల్లి సాయిత్రీబాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం సాయంత్రం స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కలివేల రాజశేఖర్, ఎర్రంపల్లె అజయ్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఉన్నత చదువులు చదివి స్వయం శక్తితో ఎదగాలనే ఉద్దేశంతో ఉద్యమాలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డన్లు విజయమ్మ, వెంకటేశ్వరమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ విముక్తికి పాటుపడిన సావిత్రి పూలే

మైదుకూరు : మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రీబాయి పూలే స్త్రీ విముక్తి కోసం పాటుపడ్డారని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆధునిక విద్య ద్వారానే మహిళలు చైతన్యవంతులవుతారని నమ్మిన సావిత్రీబాయి బాలికల కోసం పాఠశాలలను ఏర్పాటు చేశారని వక్తలు తెలిపారు.

మహిళా లోకానికే ఆదర్శం సావిత్రిబాయి పూలే

బద్వేలు అర్బన్ : మహిళా లోకానికే ఆదర్శం సావిత్రిబాయి పూలే అని మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణలు అన్నారు. మాతా సావిత్రిబాయిపూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం పూలే ఆశయసాధన సమితి చైర్మన్ బి.గురుమూర్తి ఆధ్వర్యంలో సిద్దవటంరోడ్డులోని పూలే సర్కిల్‌లోని సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, యాదవ సంఘం అధ్యక్షుడు బుర్రిరాజాయాదవ్, పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు పిచ్చయ్య, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ, ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సత్తార్, అన్వర్‌బాషా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే యూటీఎఫ్ ఆధ్వర్యంలో సిద్దవటం రోడ్డులోని సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదనవిజయకుమార్, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సావిత్రి బాయి పూలేకు నివాళి అర్పిస్తున్న రాజగోపాల్



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్లు, బీసీ సంఘాల నేతలు

మినుములో పంట కోత ప్రయోగం

మైదుకూరు : మండలంలోని మిట్టమానుపల్లెలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో మంగళవారం మినుములో పంట కోత ప్రయోగం నిర్వహించారు. క్షేత్ర దినోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మినుము పంటలో కొత్త వంగడాలు టీబీసీ-19, జీబీజీ-1 రకాలను అందించిన వీరమోహన్ అనే రైతు పొలంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. పొలంలో 5-5 మీటర్ల వైశ్యాలంలో పంటను కోసి దిగుబడిని లెక్కించారు. ఆ మేరకు పెట్టుబడి, దిగుబడిని లెక్క గట్టి రైతు ఆదాయాన్ని నిర్ణయిస్తామని శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.హర్షిత, డాక్టర్ బీఎస్ కాంతిశ్రీ తెలిపారు.

సేవలు సద్వినియోగం చేసుకోండి

బద్వేలు అర్బన్ : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం స్థానిక పోరుమామిళ్ల రోడ్డులోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైఫ్ సర్టిఫికెట్ అందజేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మీనాక్షిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో జరుగుతున్న లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఇందుకోసం పెన్షన్‌దారులు ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, పి.పి.ఓ నెంబర్, మొబైల్ ఫోన్ వెంట తీసుకురావాలని కోరారు.

ప్రభుత్వం దృష్టికి సర్పంచ్‌ల సమస్యలు

బద్వేలు : పంచాయతీలు, సర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్లలోని రంగసముద్రం సచివాలయం-1లో సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, మండలాధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన సర్పంచ్‌ల సమావేశం నిర్వహించారు. ఈనెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు సమావేశమై రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకుని కార్యాచరణపై చర్చిస్తామన్నారు. తదుపరి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్రసలహాదారులను కలిసి సమస్యలను తెలియజేస్తామన్నారు.

రోడ్లు, కాలువలు నిర్మిస్తాం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : మండలంలోని తాళ్లమాపురం గ్రామంలో రోడ్లు, కాలువల సమస్య ప్రధానంగా ఉందని, వీటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మంగళవారం సాయంత్రం తాళ్లమాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. రైతులకు రైతుభరోసా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు చోట్ల రోడ్లు, కాలువల సమస్యను ప్రస్తావించగా, సచివాలయ నిధుల ద్వారా సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాచిరెడ్డి కొండారెడ్డి, ఉపసర్పంచ్ మాచిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నందిమండలం బయపురెడ్డి, నందిమండలం వీరారెడ్డి, తుపాకుల భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, మల్లికార్జునరెడ్డి, కమాల్, బాలదస్తగిరి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాకర్స్‌ను ఇబ్బంది పెట్టొద్దు

ఎర్రగుంట్ల రోడ్డులోని ఏకో పార్కుకు వాకింగ్ కోసం వచ్చే వాకర్స్‌ను ఇబ్బంది పెట్టి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే మంగళవారం అటవీశాఖ కార్యాలయంలోని సబ్ డీఎఫ్ఓ ఎస్‌వీ దివాకర్‌తో మాట్లాడారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన ఈ పార్కును ఏర్పాటు చేయడంతో డాక్టర్లు, లాయర్లు ఆయా రంగాలకు చెందిన వ్యాపారులు, ప్రజలు నిత్యం వాకింగ్‌కు వస్తూ ఆహ్లాదంగా గడుపుతున్నారన్నారు. అయితే ఇన్‌చార్జి రేంజర్ దినేష్‌కుమార్‌రెడ్డి పార్కుకు వచ్చే వారిని ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రస్తుతం నెలకు రూ.150 చొప్పున వసూలు చేస్తుండగా దానిని రూ.500 పెంచడం, వాహనాల పార్కింగ్‌కు రూ.10 వసూలు చేయాలని నిర్ణయించడం, వాకర్స్ రోజూ రూ.10 చెల్లించాలని చెప్పడం తగదన్నారు. యథావిధిగా నెలకు రూ.150 ఫీజు వసూలు చేయాలని, పార్కులో ఏదైనా కట్టడాలకు అవసరమైతే డబ్బు చెల్లిస్తానన్నారు.



సంక్షేమ బావుట అందజేస్తున్న ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలి

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. మల్లేశ్వరి

చాపాడు : మండలవ్యాప్తంగా ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.మల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఫ్రాక్షనల్ ఐపీవీ మూడో డోస్ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు తప్పకుండా వేయాలన్నారు. గ్రామాలలోని ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.రాజేష్ కుమార్, డా.శ్రీవాణి, సీహెచ్‌ఓలు మునిరెడ్డి, రాముడు, సూపర్‌వైజర్ సరస్వతి, ఎఫ్‌పీసీ పర్యవేక్షకులు భాస్కర్, రమేష్, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డా. మల్లేశ్వరి

అవ్వాతాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

రాజుపాళెం : అవ్వాతాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ పోలా వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పోలా వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని గాదెగూడూరు గ్రామ సచివాలయంలో మంగళవారం కొత్తగా మంజూరైన పింఛను లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. అనంతరం వారు సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి కుశలవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : గోపవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ గద్ద మోషా ఆధ్వర్యంలో కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బీరం రాఘవరెడ్డి, ఎంపీటీసీలు మంజుల వసుంధర, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్ర ఓబుళరెడ్డి, ఆదినారాయణరెడ్డి, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

■ మండలంలోని సోములవారిపల్లె గ్రామ పంచాయతీకి కొత్తగా మంజూరైన 64 పింఛన్లను సోమవారం ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

■ కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇంజేటి రెడ్డమ్మ, ఉపసర్పంచ్ ఎం.నరేంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుల్లారెడ్డి, వీఆర్‌ఓ బాదుల్లా పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : కొత్తపల్లె గ్రామ పంచాయతీ ఒకటో సచివాలయంలో మంగళవారం కొత్తగా మంజూరైన 95 పింఛన్లను సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు మోష, షబ్బీర్ హుసేన్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు కల్చరల్ : పింఛన్లను అందిస్తున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

అర్హులందరికీ పింఛన్లు

బద్వేలు : అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు అందజేస్తుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సి.బాషా, జెడ్పీటీసీ ముత్యాలప్రసాద్‌లు పేర్కొన్నారు. పోరుమామిళ్ల మండలంలోని పోరుమామిళ్ల పంచాయతీలో నూతనంగా మంజూరైన పింఛన్లను వారు లబ్ధిదారులకు అందజేశారు. ఉపసర్పంచ్ రాళ్ల పల్లిరవి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అల్లా, మాజీ ఎంపీపీ శకునాలఈశ్వరమ్మ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చెప్పాడంటే చేస్తాడు

బి.కోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట చెప్పాడంటే తప్పక నెరవేరుస్తారని ఎంపీపీ కోడూరు చెన్నమ్మ తెలిపారు. జగనన్న పింఛన్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని పాయలకుంట్ల సచివాలయంలో ఎంపీపీ చేతులమీదుగా, మేకవారిపల్లె సచివాలయంలో మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ పి.రమణమ్మ, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డిల చేతులమీదుగా, మున్నెల్లిలో మండల ఉపాధ్యక్షుడు ఓ.మాధవరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డిలు, పెద్దుళ్ళపల్లెలో సర్పంచ్ పీరమ్మ, మాజీ జెడ్పీటీసీ రామకృష్ణారెడ్డి చేతులమీదుగా కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.



లబ్ధిదారులకు కొత్త పింఛన్ అందచేస్తున్న నాగార్జునరెడ్డి



ప్రొద్దుటూరు : సోములవారిపల్లెలో పింఛన్లను అందిస్తున్న ఎంపీపీ శేఖర్ యాదవ్

చెప్పినమాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

పోరుమామిళ్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినమాట ప్రకారం పింఛన్ పెంచి మాటని లబెట్టుకున్నారని పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారులు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పోరుమామిళ్లలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

మాటతప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్

బద్వేలు అర్బన్ : ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ.2750లు పెంచి మాటతప్పని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని పుట్టాయపల్లె సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి అన్నారు. మంగళవారం పుట్టాయపల్లె సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా పింఛన్ మంజూరైన 12 మంది లబ్ధిదారులకు పింఛన్ కార్డులను అందజేశారు.

ఘనంగా ఆశాడే

బి.కోడూరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నోడల్ అధికారి ఎ.బి.పుష్పాంజలి అధ్యక్షతన డాక్టర్ ఎస్.వినీత్‌కుమార్ రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్‌ల ఆధ్వర్యంలో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు వ్యాధినిరోధక టీకాలు, వాటి ప్రాముఖ్యత గురించి, కిల్కారి వాయిస్, వాటి మెసేజ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే 12 వారాల నుంచి 9 నెలలు నిండిన గర్భిణులు కాన్పు అయ్యే వరకు, పుట్టిన బిడ్డకు సంవత్సరం వయస్సు వచ్చే వరకు 72 మెసేజ్‌ల ద్వారా ఆరోగ్యపరంగా టీకాలు మిస్ కాకుండా సమాచారం ఇవ్వబడుతుందని తెలిపారు. 14423, 14424 నెంబర్లకు ఫోన్ చేస్తే గర్భిణులకు, ఆశా కార్యకర్తలకు మొత్తం సమాచారం వాయిస్ మెజేస్ వస్తుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగమణి, ఆరోగ్య విస్తరణాధికారులు నరసింహారెడ్డి, రఘురాములు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తలకు సూచనలిస్తున్న వైద్యాధికారులు



ఉచిత వైద్య శిబిరం

రాజుపాళెం : మండలంలోని తొండలదిన్నె గ్రామంలోని మఠం వద్ద మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యులు నిర్వహించారు. గ్రామానికి చెందిన వద్ద సుబ్బరాయుడు జ్ఞాపకార్థం ఆయన కుమారులు, అల్లుడు, మొత్తం 7 మంది వైద్యులు అక్కడకు వచ్చిన రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యులు వి.సూర్యప్రకాష్, వి.సునీత, జి.సుదర్శన్, జి.ఉదయ భారతి, జి.శ్రీహరి, మహిత్, కార్తీక్ వైద్య సేవలందించారు. ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాక మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడంతో భారతీయ కిసాన్ సంఘం మండల శాఖ ఆ ఏడు మంది వైద్యులను ఘనంగా సన్మానించారు.



అవినీతికి తావు లేకుండా పథకాలు

- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి
- 123 మందికి కొత్త పింఛన్ల పంపిణీ

మైదుకూరు : రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా సీఎం జగన్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మునిసిపాలిటీ పరిధిలోని కొత్త పింఛన్లు మంజూరైన 123 మందికి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో పింఛన్ పొందాలంటే జన్మభూమి కమిటీకి లంచాలు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు అవినీతికి ఆస్కారం లేకుండా అర్హత ఉంటే పథకాలను అందిస్తున్నామని కొనియాడారు. పింఛన్లపై తెలుగుదేశానికి మాట్లాడే నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, కమిషనర్ రాముడు, మునిసిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, కౌన్సిలర్లు వెంకటసుబ్బన్న, వెంకటేష్, కో-ఆప్షన్ సభ్యుడు దండు సుబ్బయ్య, ట్రాక్టర్ గౌస్, వైఎస్సార్‌సీపీ నాయకులు బీఎల్ రఘురామయ్య, షాషా, కందనూరు షరీఫ్, రామదాసు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే మీ ముందుకు

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీయడానికే మీ ముందుకు వస్తున్నామని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మల్లెపల్లె పంచాయతీలోని చెంచయ్యగారిపల్లె, శ్రీరామ్ నగర్ గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలు లేవని.. కేవలం ప్రజా సమస్యలు తెలుసుకోవాలనే దృఢ సంకల్పంతో మీ వద్దకు వచ్చామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందుతున్నాయా లేదా అని ఆరాతీయడానికే ప్రతి ఇంటికి తిరుగుతున్నామన్నారు. చెంచయ్యగారిపల్లెలో ప్రభుత్వ పథకాలు వస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అయితే రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలు అధికంగా ఉన్నాయని ఎమ్మెల్యేకు తెలిపారు. శ్రీరామ్‌నగర్‌లోనూ ఇలాంటి సమస్యలనే రావడంతో పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. మల్లేపల్లె పంచాయతీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ వర్గీయుడి కుటుంబానికి రూ.1.50లక్షలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పథకాల అమలును పారదర్శకతతో చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మేకల రత్నకుమార్ యాదవ్, సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ సి.కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : అర్హత ఉంటే ప్రతి ఒక్కరికీ పింఛను మంజూరవుతుందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం మల్లేపల్లె గ్రామ సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పింఛన్ల కోసం కొందరు ఆధార్‌లో వయసును మార్చినట్లు ఆరోపణలు వచ్చాయని అలాంటి వాటిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అర్హతలేని దివ్యాంగులకు పింఛన్ మంజూరు అయ్యిందని, చేతివాటం ప్రదర్శించిన వెల్ఫేర్ అసిస్టెంట్, బద్వేలులోని ప్రభుత్వ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ కొండారెడ్డి ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అర్హతలేని వారు పింఛన్ పొందితే కేసులు నమోదు చేయాలని, ఇందుకు సహకరించిన అధికారులకు నోటీస్ ఇవ్వాలంటూ ఆదేశించారు.



బ్రహ్మంగారిమఠం: టీడీపీ సర్పంచ్ లక్ష్మీదేవికి పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి